శనివారం 24 ఆగస్టు 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## మరో ఫార్మా కంపెనీలో ప్రమాదం

అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

8

## ప్రజాభాగస్వామ్యంతో పారదర్శకంగా ఉపాధి పనులు

- మాకవరం గ్రామసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

7



# పల్లెలే పట్టుగొమ్మలు!

- గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం
- పంచాయతీలను అభివృద్ధి బాట పట్టిస్తాం
- సర్పంచులను ఉత్సవ విగ్రహాలు చేసిన వైసీపీ
- నరేగా బిల్లులు వైసీపీ సొంత జేబుల్లోకి..
- అసమర్థులు ఐదేళ్లు.. రాజ్యమేలారు..
- ఎమ్మెల్యే ఎంతో... గ్రామాభివృద్ధికి సర్పంచి అంత
- ఉపాధి దినాలు 21.50 కోట్లకు పెంపు
- వానపల్లి గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో



11నుంచి

## నూతన ఇసుక పాలసీ

- ప్రతి ఒక్కరికీ ఇల్లు.. విద్యుత్.. నీళ్లు
- త్వరలోనే ఉచిత గ్యాస్ సిలిండర్లు..
- చెత్తరహిత గ్రామాలను ఆవిష్కరిస్తా..
- రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టిస్తా
- దేశంలోనే రాష్ట్రం నెంబర్ 1గా ఉండాలి
- వానపల్లి గ్రామసభలో సీఎం చంద్రబాబు
- పోలవరాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం
- వైసీపీ నిర్లక్ష్యంతో నష్టపోయామని ఆవేదన
- హోదా ప్రజలిస్తే వస్తుంది... బెదిరిస్తే రాదని వ్యాఖ్య

3లో

స్వయంపాలనతోనే..

## స్వర్ణ పంచాయతీ సాధ్యం!

- ఆర్థికంగా గ్రామాలు బలోపేతం కావాలి
- సర్పంచులు, ప్రజలే గ్రామాభివృద్ధికి నిర్ణేతలు
- ఒకేరోజు 13,326 గ్రామసభలు ఓ రికార్డు
- కోటిమంది హాజరీ మరో రికార్డు..
- రూ.4500 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- గ్రామాభివృద్ధి పనులపై మరింత చైతన్యం
- వైసీపీ హయాంలో లెక్కాపత్రం లేకుండా పనులు
- భవిష్యత్ అవసరాలకంటూ కొంత భూమి ఉండాలి
- గత సర్కారు హయాంలో భూ సమస్యలు కోకొల్లలు
- త్వరలో గ్రామసభల తరహాలోనే రెవెన్యూ సభలు
- భూకబ్జాదారులపై గూండా యాక్ట్ తెచ్చే యోచన
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఉత్సాహంగా మైసూరువారిపల్లె గ్రామసభ

6లో



## పొలిటికల్ పెన్‌కౌంటర్



ఫార్మా పేలుడు ఘటనలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరామర్శకు వెళ్లిన జగన్.. అక్కడ పళ్లికిలించే దృశ్యాలపై సోషల్ మీడియా బాంబులు పేలుస్తోంది. పైగా విస్ఫోటన ఘట్టంలో ధైర్యం చెప్పాల్సింది పోయి.. తన జమానా గురించి అసత్యాలు చెప్పడం విమర్శలకు తావిస్తోంది.

ఎన్నాళ్లని కొట్టగలవు
సెల్ఫ్ డబ్బా.. జలగన్నా!
పేరుగొప్ప చెప్పడాన్కి
సందర్భమిది కాదన్నా..!?

నీ ఘనతా ఘనకార్యం
చూసెకదా ఓటువేసి..!
తీరుకోని తీర్పిచ్చెను....
రాష్ట్రజనం కలిదూసి!!

నిన్నుచూసి భోరుమనిరి
బాధతోటి క్షతగాత్రులు!?
పొద్దున్నే.. దరిద్రాన్ని
చూడలేక.. కన్నీళ్లు!!

నువ్వెంతటి వాడివోయ్
బాబునెంచి చూడటాన్కి..
అంగుష్టమాత్రులకు...
అర్హతేది.. అనడానికి...!!

-మహాదేవ

## ఉపాధి కల్పించి ఆదుకోండి!

- భూమిని నిషేధిత జాబితాలో చేర్చారు, న్యాయం చేయండి
- 30వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'లో విన్నపాల వెల్లువ
- సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి భరోసా

5లో



## స్కిల్ సర్వే మొక్కుబడిగా ఉండకూడదు!

- అనవసరమైన ప్రశ్నలతో అపోహలకు గురిచేయొద్దు
- అంతిమంగా సర్వే లక్ష్యం యువతకు ఉద్యోగాల కల్పనే
- మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్ట్‌గా సర్వే
- నైపుణ్య గణనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

4



విద్యాసంవత్సరం మొదలయ్యే నాటికే...

## పాఠ్యపుస్తకాలు సిద్ధం కావాలి

- ఏ స్థాయిలో ప్రశ్నాపత్రాలు లీకైనా కఠిన చర్యలు
- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్

4

# గ్రామాలకు పండుగ!



- ఊరూరా విజయవంతంగా గ్రామ సభలు
- 13,326 పంచాయతీల్లో ఒకే రోజు నిర్వహణ
- రికార్డు స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న కోటి మందికిపైగా ప్రజలు
- రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి పనులకు తీర్మానాల ఆమోదం
- 54 లక్షల కుటుంబాలకు ఉపాధి

- వివరాలు 8 లో..

## అబద్ధాలు, అసత్యాలకు కేరాఫ్‌గా జగన్‌రెడ్డి

జనం ఛీకొట్టినా మారని తీరు: మంత్రి అచ్చెన్నాయుడు

4



## రోడ్లపై నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోండి

- తాగునీరు, రోడ్లు, పార్కులు, వీధి దీపాలపై దృష్టిపెట్టాలి
- అనుమతి లేని లేఅవుట్లపై కఠినంగా వ్యవహరించండి
- రోడ్లపై పశువులు, పందులు, కుక్కల సంచారం కనిపించొద్దు
- సెంట్రల్ డివైడర్లపై ప్రకటనల బోర్డులను అనుమతించవద్దు
- మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లతో మంత్రి పొంగూరు నారాయణ

9లో

చైతన్యరథం

# పల్లెలే పట్టుగొమ్మలు!



కొత్తపేట/ వానపల్లి (చైతన్య రథం): గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు పంచాయతీలను నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో ఒక్క రోడ్డు వేయలేదు. కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తాం. గ్రామాభివృద్ధికి రాబోయే రోజుల్లో ఏంచేస్తామో ప్రస్తుత గ్రామసభల ద్వారా మనం చర్చించుకున్నాం. రాష్ట్రంలో ఒకే రోజున 13,226 పంచాయతీల్లో గ్రామసభలు పెట్టుకున్నాం. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నా. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఏ ద్వారా గ్రామసభలు పెట్టాలి. సర్పంచి ఏ పని చేయాలన్నా గ్రామసభ ఆమోదముండాలి. రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజున గ్రామ సభలు పెట్టడం చారిత్రక ఘట్టం. రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో ఒక్కసారైనా గ్రామ సభ నిర్వహించి మాట్లాడారా? ఒక సీఎం, డిప్యూటీ సీఎం మీతో కలిసి సాదాసీదాగా మీ వద్దకు వచ్చి మాట్లాడారా? నాడు సీఎం వస్తున్నాడంటే చెట్లన్నీ నరికేయాలి, పరదాలు కట్టాలి. అందరినీ అరెస్టు చేసి ఇంటినుండి బయటకు రాకుండా చేశారు. స్కూళ్లన్నీ మూసేసి బస్సులు ఆయన సమావేశాలకు మళ్లించారు. కానీ ఇప్పుడు మహిళలు స్వేచ్ఛగా వచ్చి సభలో కూర్చున్నారు. బలవంతంగా డ్వాక్రా సంఘాల ద్వారా జనాన్ని తీసుకొచ్చి నాడు ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు ఆ పరిస్థితులన్నీ పోయా యి. గత ప్రభుత్వంలో సభకు వచ్చిన వాళ్ల వెళ్లి పోతుంటే అడ్డుకోవడానికి గోతులు తవ్వారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక నియంతకాలామా.? అందుకే చెప్తున్నా మాది సింపుల్ గవర్నమెంట్... ఎఫెక్టివ్ గవ ర్నెన్స్' అని సీఎం నారా చంద్రబాబు ఉపన్య సించారు. కోనసీమ అంబేద్కర్ జిల్లా కొత్తపేట నియోజకవర్గం వానపల్లి గ్రామంలో స్వర్ణ పంచాయతి గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.

## నరేగా బిల్లులు వైసీపీ సొంత జేబుల్లోకి..

'మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి ఈ సభ ద్వారా రూ.4,500 కోట్లు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రం మొత్తం 87 రకాల పనులను గ్రామాల్లో చేయడానికి గ్రామసభల ద్వారా ఆమోదిస్తున్నాం. నరేగా కార్యక్రమం ద్వారా అందరికీ పని కల్పించాలి. ఇది ప్రభుత్వ బాధ్యత. 54 లక్షల కుటుంబాలకు నరేగా ద్వారా పని దొరకుతుంది. వానపల్లి బాగుంటే అంబేద్కర్ జిల్లా బాగుంటుంది. అంబేద్కర్ జిల్లా బాగుంటే దేశం బాగుంటుంది. రాష్ట్రంలో 3.54 కోట్ల మంది గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటున్నారు. 1.50 కోట్ల మంది పట్టణాల్లో ఉంటున్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. 2014 నుండి 2019 మధ్య గ్రామాల్లో అన్ని పనులు చేసి స్వర్ణయుగంగా మార్చాం. 2019 తర్వాత ఒక్క పని కూడా గ్రామాల్లో చేయలేదు. నరేగా బిల్లులు దుర్వినియోగం చేశారు. సొంత జేబుల్లోకి మళ్లించుకున్నారని ముఖ్యమంత్రి దుయ్య బట్టారు. నాడు తాము తాగునీటికి ప్రాధాన్యమిద్దా మని, పంచాయతీల్లో సిమెంట్ రోడ్లకు ప్రాధాన్య మిచ్చామన్నారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఉంటారు. ఎమ్మెల్యే ఎంత ముఖ్యమో గ్రామానికి సర్పంచి అంతే ముఖ్యమని చంద్రబాబు వివరించారు. గత ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలనూ అపహాస్యం చేసిందని, ఎన్నికలు జరగకుండా రౌడీయిజం చూపించారన్నారు. 'అమరావతిలో ఒక సైకో ఉంటే ఊరికో సైకో తయారై అతలాకుతలం చేశారు. నన్ను కూడా ఐదేళ్లు ఇబ్బందులు పెట్టారు. మన ప్రభుత్వం వచ్చాక మాజీ సీఎం, వైసీపీ నేతలను అడ్డుకున్నామా.? జగన్‌లాంటి వ్యక్తులు సమాజానికి చేటు. టీడీపీ చరిత్రలో లేని విధంగా 93 శాతం సీట్లతో గెలిపించి బ్రహ్మరథం పట్టారు. చాలా జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేశాం. దీనికి కారణం గత పాలనలో పడ్డ ఇబ్బందులే'నని సీఎం పేర్కొన్నారు.

- గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం
- పంచాయతీలను అభివృద్ధి బాట పట్టిస్తాం
- సర్పంచులను ఉత్సవ విగ్రహాలు చేసిన వైసీపీ
- నరేగా బిల్లులు వైసీపీ సొంత జేబుల్లోకి..
- అసమర్థులు ఐదేళ్లు.. రాజ్యమేలారు..
- ఎమ్మెల్యే ఎంతో... గ్రామాభివృద్ధికి సర్పంచి అంత
- ఉపాధి దినాలు 21.50 కోట్లకు పెంపు
- వానపల్లి గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



## అసమర్థులు రాజ్యమేలారు..

'రాష్ట్రానికి గత ఐదేళ్లు శని పట్టింది. ఇప్పుడు కూడా ఒక భూతం ఉంది. దాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. మంచి భవిష్యత్తు కావాలంటే భూతాన్ని పూర్తిగా భూమిలో పాతేయాలి. మిత్రుడు పవన్ కల్యాణ్, నాకంటే కూడా జగన్ గొప్పవాడా.? నెత్తిన రూపాయి పెట్టి వేలం వేస్తే పైసాకు అమ్ముడుపోడు. అటువంటి వ్యక్తులు ఐదేళ్లు సీఎంగా ఉన్నారు. 2014 నుండి 19 మధ్య 27,444 కి.మీ సీసీ రోడ్లు వేశాం. మన ప్రభుత్వాన్ని కొనసాగించి ఉంటే నూటికి నూరు శాతం అన్ని గ్రామాల్లో రోడ్లు వేసేవాళ్లం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 6643 కి.మీ మాత్రమే సీసీ రోడ్లు వేశారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మహిళల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు కట్టించాం. చెత్త నుండి సంపద తయారు చేయాలని మీ ఊర్లోనే కంపోస్ట్ తయారు చేయాలని 9,838 షెడ్లు నిర్మించాం. రంగుల పిచ్చోడు వాటికి రంగులేసుకున్నారు తప్ప వినియోగించలేదు. 25.22 లక్షల ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేశాం. కానీ ఒక దుర్మార్గుడి నిర్లక్ష్యంతో 40 శాతం పని చేయడం లేదు. పంచాయతీ నిధులివ్వకుండా దారి మళ్లించారు. నేను, పవన్ కల్యాణ్ రాగానే రూ.998 కోట్లు పంచాయతీలకు విడుదల చేశాం. మళ్లీ రూ.1100 కోట్లు విడుదల చేయబోతున్నాం. మొత్తంగా పంచాయతీలకు రూ.2,100 కోట్లు రాబోతున్నాయని చంద్రబాబు వివరించారు. నరేగా డబ్బులు కూడా వస్తున్నాయని, వీటి ద్వారా గ్రామాల్లో మళ్లీ అభివృద్ధిని చూపిస్తామన్నారు. పంటకుంటలు 8.97 లక్షలు తవ్వితే.. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కటీ తవ్వలేదన్నారు. 3.67 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పెంచితే, గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క ఎకరా కూడా హార్టికల్చర్ పెంచింది లేదన్నారు. ఉపాధి హామీ పనికి బోర్డు పెట్టాం.. సోషల్ ఆడిట్ చేశాం. కానీ గత ఐదేళ్లు ఏంచేశారో తెలీదు. ఎన్టీఆర్ జలసిరి కింద 32,693 బోర్లు తవ్వి పంపుసెట్లు పెడితే, గత ప్రభుత్వం 2,550 బోర్లు మాత్రమే వేశారు. ఓడీఫ్ రాష్ట్రంగా మార్చాం. వైసీపీ ప్రభుత్వం స్వచ్ఛభారత్ ద్వారా వచ్చిన డబ్బులు కూడా ఖర్చు చేయలేదు. రాబోయే రోజుల్లో 17,500 కిమీ సీసీ రోడ్లు వేస్తాం. రెండుమూడేళ్లలోనే గ్రామాల్లో ప్రతి వీధికి సిమెంట్ రోడ్లు వేస్తాం. మట్టిలో నడిచే పని లేకుండా చేస్తాం. 10 వేల కి.మీ సీసీ డ్రెయిన్లు నిర్మిస్తాం. 2,500 కి.మీ బీటీ రోడ్లు వేస్తాం. 4.5 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్, 5 లక్షల పంటకుంటలు, పశువుల, జీవాల కోసం 1.5 లక్షల షెడ్లు నిర్మిస్తాం. 15 కోట్ల నుండి 21.50 కోట్లకు ఉపాధి హామీ పని దినాలు పెంచబోతున్నాం. పెరిగిన ధరల దృష్ట్యా ఉపాధి హామీ కూలీ రేట్లు కూడా పెంచబోతున్నా'మని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### వానపల్లి గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి..

'వానపల్లి గ్రామంలోనూ కొన్ని సమస్యలు ఉన్నాయి. రూ.10.20 కోట్లతో 16 పనులకు మనం నేడు ఆమోదం తెలుపుకుంటున్నాం. సీసీ రోడ్లు 9.3 కిమీలకు రూ.5.60 కోట్లు, మురుగు కాల్వలు 4.5 కి.మీలకు రూ.2.2 కోట్లు, 3.5 కి.మీ గ్రావెల్ రోడ్లకు రూ.35 లక్షలు, పశువుల కొట్టాలకు రూ.25 లక్షలు, ఉద్యాన పంటలకు రూ.10.50 లక్షలు, ఇలా పలు రకాల పనులను ఈ యేడాది చేయబోతున్నాం. పేదరికం లేకుండా పైకి తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలి. టెక్నాలజీ యుగంలో ఉన్నాం, సంపద సృష్టిస్తున్నాం. ఆ సంపద కొందరి చేతుల్లోకే వెళ్తోంది. కనీస అవసరాలు కల్పించి, కనీస ఆదాయ మార్గాలు చూపించేందుకు ఆలోచిస్తున్నాం. సంపద ఉన్నవారిలో 20 శాతం మంది పేదరికంలో ఉన్న 20 శాతం మందిని ఆదుకుంటే ఆర్థికంగా పైకి వస్తారు. జనవరి నుండి జన్మభూమి 2.0 కార్యక్రమం తీసుకొస్తాం. ప్రపంచంలో ఎక్కడున్నా గ్రామాల నుండి వెళ్లిన వారు గ్రామాభివృద్ధికి పాటుపడాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

చైతన్యరథం




# 11 నుంచి నూతన ఇసుక పాలసీ



- ప్రతి ఒక్కరికీ ఇల్లు.. విద్యుత్.. నీళ్లు
- త్వరలోనే ఉచిత గ్యాస్ సిలిండర్లు..
- చెత్తరహిత గ్రామాలను ఆవిష్కరిస్తా..
- రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టిస్తా
- దేశంలోనే రాష్ట్రం నెంబర్ 1గా ఉండాలి
- వానపల్లి గ్రామసభలో సీఎం చంద్రబాబు
- పోలవరాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం
- వైసీపీ నిర్లక్ష్యంతో నష్టపోయామని ఆవేదన
- హోదా ప్రజలిస్తే వస్తుంది... బెదిరిస్తే రాదని వ్యాఖ్య

కొత్తపేట/ వానపల్లి (చైతన్య రథం): ఇసుక బుక్ చేసుకుంటే.. రూపాయి ధర చెల్లించాల్సిన పనిలేకుండా నేరుగా ఇంటికే వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సీనరేజ్, తవ్వకం, రవాణా ఖర్చులు పెట్టుకుంటే చాలని, ఇసుకకు ధర చెల్లించాల్సిన పనిలేదన్నారు. చిన్నపాటి సమస్యలనూ త్వరలోనే పరిష్కరిస్తామని అంటూ.. సెప్టెంబర్ 11 నుంచి నూతన ఇసుక పాలసీ అమల్లోకి తేనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. సచివాలయంలో రిజిస్టర్ చేసుకుంటే నేరుగా ఇసుక ఇంటికి వస్తుంది. మీరే నేరుగా లారీనో, ట్రాక్టరో తీసుకెళ్తే టోకెన్ ఇస్తారు. ఆ టోకెన్ ఇచ్చి ఇసుక తెచ్చుకోవచ్చు అన్నారు. కోనసీమ అంబేద్కర్ జిల్లా కొత్తపేట నియోజకవర్గం వానపల్లి గ్రామంలో నిర్వహించిన స్వర్ణ పంచాయతి గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. నైపుణ్య గణన చేపట్టబోతున్నాం. చదువుకున్న యువత ఉద్యోగాలకు నైపుణ్యం అవసరం. నైపుణ్యం ఉంటే రెట్టింపు ఆదాయం వస్తుంది. నైపుణ్య గణన చేసి నైపుణ్యం పెంచుతాం. ప్రకృతి సేద్యానికి ముందుకు వెళ్లాం. ప్రస్తుతం 12 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతుంది. దాన్ని 50 లక్షల ఎకరాలకు తీసుకెళ్తాం.

రైతులకు పెట్టుబడి భారాన్ని తగ్గిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ యేడాది వర్షాలు బాగా పడ్డాయని, రాబోయే రోజుల్లో కరవు లేకుండా చూస్తామన్నారు. పోలవరం రాష్ట్రానికి వరమంటూ.. ఒక దుర్మార్గుడు నాశనం చేశాడన్నారు. 'డయాఫ్రంవాల్, గైడ్ బండ్, కాఫర్‌డ్యాం దెబ్బతిన్నాయి. 2021నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్టు మొత్తం పడకేసింది. డయాఫ్రం వాల్ కొత్తది కట్టాల్సి వస్తోంది. లేదంటే ఉభయ గోదావరి జిల్లాలు కొట్టుకుపోయే ప్రమాదముంది. డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు అదనంగా భారం పడుతోంది. ప్రజల ప్రాణాలకంటే మాకు ఏదీ ముఖ్యంకాదు. రైతులకు గత ప్రభుత్వం పెట్టిన రూ.1674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించాం. ధాన్యం అమ్మిన రెండు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తాం. బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంగా వ్యవహరిస్తాం. కేంద్రం వివిధ కార్యక్రమాలకు ఇచ్చిన డబ్బులను గత పాలకులు దుర్వినియోగం చేశారు. దీంతో నిధులు కేంద్రం నిలిపేసింది. గత ప్రభుత్వం ఖర్చుపెట్టిన వాటికి వివరాలు లేవు' అని సీఎం పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరికీ ఇల్లు.. ప్రతి ఇంటికీ విద్యుత్, నీళ్లు

'గ్రామాలకు ఏం కావాలో కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి ఇల్లుండాలి. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇంటి స్థలమిచ్చి ఇళ్లు కట్టిస్తాం. ప్రతి ఇంటికి కరెంట్ ఉండాలి. వానపల్లి గ్రామంలో ఇళ్లులేని 610 కుటుంబాలకు ఇళ్లు కట్టిస్తాం. రాష్ట్రంలో ఎవరూ ఇళ్లు లేదనకుండా నిర్మిస్తాం. కరెంట్, కుళాయి ద్వారా నీళ్లిస్తాం. ప్రతి ఇంటిక మరుగుదొడ్డి ఉండాలి. గ్యాస్ కనెక్షన్ ఉండాలి. త్వరలోనే ఇంటింటికీ 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తాం. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, వీధి దీపాలు ఉండాలి. చెత్త కనబడకుండా స్వచ్ఛ గ్రామాలుగా ఉండాలి. రాష్ట్రంలోని రోడ్లన్నీ బాగు చేస్తాం. గ్రామానికి దగ్గర ఆసుపత్రులు, స్కూళ్లు ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు రోడ్లు చూశారా... ఐదేళ్లలో పైసా కూడా ఖర్చు చేయకుండా గోతులు పెట్టారు. ఈ గోతులు చూస్తుంటే భయంగా ఉంది. రూ.10 లక్షల కోట్ల అప్పులతో పాలన ప్రారంభించాం. జీతాలు, పెన్షన్లు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. కానీ ప్రజలకు మంచి చేయాలనే మనసుంది. ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టగానే ఐదు హామీల అమలుపై సంతకాలుపెట్టా. మొదటి సంతకం నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీపై పెట్టాం. నా ఆలోచనంతా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే. రెండో సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. మీ నాన్న, తాత భూములు ఇచ్చారు. ఆ పట్టా పుస్తకాలపై ఎవరి బొమ్మ ఉండాలి... మీది. కానీ వాళ్ల బొమ్మ వేశారు. రాజముద్రతో మళ్లీ పట్టాలు మీకు ఇస్తాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు... అది వచ్చి ఉండుండే మీ భూములు మీకు దక్కేవి కావు. సాక్షి నుండి గుమస్తాలు తెచ్చి కూర్చోబెట్టేవారు. దుర్మార్గమైన ఆలోచనలు చేశారు. మన జుట్టు పట్టుకుని ఆడించాలని చూస్తే దేవుడు సరైన సమయంలో సరైన చోట కూర్చోబెట్టారు' అని సీఎం చంద్రబాబు గత పాలకుడికి చురకలు అంటించారు.

## జనాభాను పెంచాల్సిన తరుణమిది

'ప్రతి ఒక్కరూ అవకాశాలు అందిపుచ్చుకోవాలి. ప్రజలను ఆస్తిగా చూడాలి. కొన్ని దేశాల్లో పిల్లల్ని కనడం మానేశారు. యువత తగ్గిపోతే గ్రామాల్లో వృద్ధులు పెరిగిపోతారు. పుట్టేవాళ్ల సంఖ్య తగ్గి... చనిపోయే వారి సంఖ్య పెరుగుతోంది. గతంలో నేనే జనాభా నియంత్రణ పాటించాలని చెప్పా... ఇప్పుడు జనాభా పెంచండని చెప్తున్నా. ఇద్దరికంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు అన్న నిబంధన రద్దు చేశాం. సోలార్ ద్వారా కరెంట్ ఇంట్లోనే తయారు చేసుకునే రోజు వచ్చింది. ఇంట్లో కరెంట్ ఉత్పత్తి చేసుకుని మిగిలిన కరెంట్ గ్రిడ్‌కు అమ్మొచ్చు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ కూడా వినియోగంలోకి వస్తోంది. 2047 నాటికి దేశం నెంబర్ 1 లేదా 2గా ఉంటుంది. 2029 నాటికి ప్రపంచంలో 3వ స్థానానికి వస్తుంది. మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1గా ఉండాలి. ప్రపంచంలో తెలుగువాడు అగ్రస్థానంలో ఉండాలి. తలసరి ఆదాయంలో తెలుగువారు చిరునామాగా ఉండాలి. ఐదేళ్లలో మీరు ఊహించని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం చేస్తుంది. రాష్ట్రానికి మంచి జరగాలి, మమ్మల్ని నమ్మిన తెలుగుజాతిని నెంబర్ వన్‌గా మా ప్రభుత్వం ఉంచుతుంది. రాష్ట్రంలో ప్రజలు చెప్పింది కూడా విని ప్రతి ప్రజాప్రతినిధి, అధికారులు పని చేయాలి.. మనం ప్రజల కోసమే ఉన్నాం... ప్రజల కోసమే పని చేయాలి' అని సీఎం

## హోదా ప్రజలిస్తే వస్తుంది... బెదిరిస్తే రాదు

'మీరు జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. కానీ ప్రతిపక్ష హోదా కావాలట. ప్రజలు ఇస్తే వచ్చేది హోదా... ప్రజలు గెలిపిస్తే వచ్చేది పదవి. కానీ దబాయిస్తేనో, నేరం చేస్తేనో, బెదిరిస్తేనో పదవులు రావు. ప్రతినెలా అధికారులు, ప్రజాప్రతినిధులు పేదల దర్శనం చేసుకోవాలని పేదల సేవలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. రూ.3 వేల పింఛను రూ.4 వేలకు ఎన్డీయే ప్రభుత్వం పెంచింది. పింఛను ఇవ్వాలంటే వాలంటీర్లు మాత్రమే ఇవ్వాలని రాజకీయం చేసి 35 మంది వృద్ధులను చంపారు. కానీ నేడు మనం వాలంటీర్లు లేకుండా ఒకే రోజున 98 శాతం పింఛన్ ప్రభుత్వ యంత్రాంగంతో ఇచ్చాం. వికలాంగులకు పింఛను రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచాం. లేచి తిరగలేని వారికి రూ.15 వేలు పింఛను ఇస్తున్నాం. నేను పడే కష్టం ప్రజల కోసమే. సంపద సృష్టించి ప్రజలకే ఖర్చు చేస్తాం. మా ఉద్యోగులకు కూడా 1నే జీతాలు ఇస్తున్నాం. ఒకేసారి 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. వచ్చే నెల చివరి నాటికి 203 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తెస్తాం. దాతలు ముందుకొచ్చి విరాళాలు ఇస్తున్నారు. వారిని అభినందిస్తున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# ఉపాధి కల్పించి ఆదుకోండి!

- భూమిని నిషేధిత జాబితాలో చేర్చారు, న్యాయం చేయండి
- 30వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'లో విన్నపాల వెల్లువ
- సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి భరోసా



అమరావతి(చైతన్యరథం): ఆపదలో ఉన్న వారికి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" అండగా నిలుస్తోంది. ఉండవల్లి నివాసంలో 30వ రోజు శుక్రవారం ప్రజా దర్బార్‌కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్ ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి... తాను అండగా ఉంటానని, వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని బాధితు లకు భరోసా ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తుల్లో కొన్నింటిని చూస్తే...

## అన్న క్యాంటీన్‌లో ఉపాధి కల్పించండి

అనారోగ్యంతో బాధపడుతున్న తన భర్తకు పెన్షన్ మంజూరుచేయడంతో పాటు కుటుంబ పోషణ కోసం అన్న క్యాంటీన్ లో ఉపాధి కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంకు చెందిన షేక్ ఖాసీంబీ.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తమకు శాశ్వత ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలని చినకాకానికి చెందిన డి.అరుణ కుమారి కోరారు.

దివ్యాంగుడనైన తాను డిగ్రీ పట్టభద్రుడనని, ఎలాం టి ఆధారం లేని తమ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన ఏ.రామారావు విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

## భూమిని నిషేధిత జాబితాలో చేర్చారు, న్యాయం చేయండి

రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విన్నపాలు చూస్తే.. దశాబ్దా లుగా తమ అధీనంలో ఉన్న భూమిని నిషేధిత భూము ల జాబితాలో చేర్చారని, విచారించి ఎన్‌వోసీ జారీ చేయాలని శ్రీకాకుళం జిల్లా ఫాజుల్ బాగ్ పేటకు చెందిన తిర్లంగి లక్ష్మి కోరారు.

తెలుగు, సంస్కృత అకాడమీలో టైమ్ స్కేల్ ఉద్యో గులుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించ డంతో పాటు హెచ్ఆర్ఏ, సీసీఏను కొనసాగించాలని సిబ్బంది కోరారు.

ఏపీ సాంకేతిక విద్యాశాఖలో కాంట్రాక్టు ఉద్యోగు లుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, పోస్టింగ్ ఆర్డర్స్ మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని తిరిగి ఇప్పించా లని నంద్యాల జిల్లా తమ్మరాజుపల్లెకు చెందిన పాణ్యం శివ విజ్ఞప్తి చేశారు.

డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించా లని ఏలూరు జిల్లా కామవరపుకోటకు చెందిన గెద్దం శ్యామ్ బాబు కోరారు.

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు సీఎంఆర్ ఎఫ్ ద్వారా వైద్య సాయం అందించాలని నెల్లూరుకు చెందిన ఏ.సుజాత విజ్ఞప్తి చేశారు.

వంశపారంపర్యంగా సంక్రమించిన తమ 2.08 ఎకరాల వ్యవసాయ భూమికి పట్టా,పాస్‌బుక్ మంజూ రు చేయాలని తిరుపతి జిల్లా గాజుల పెళ్లూరుకు చెందిన ఎమ్.రజిత కోరారు.

గత వైసీపీ ప్రభుత్వ అండతో నకిలీ పత్రాలు సృష్టించి తన 32సెంట్ల స్థలాన్ని బంధువులు కబ్జా చేశారని,విచారించి తగిన న్యాయంచేయాలని పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం కనుమల చెరువుకు చెందిన గుమ్మా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాల ను పరిశీలించి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.











చైతన్యరథం

# స్వయంపాలనతోనే..

# స్వర్ణ పంచాయతీ సాధ్యం!

అమరావతి (చైతన్య రథం): మనం పుట్టిన గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు ఏంకావాలి? అన్న స్పష్టమైన ఆలోచనే ఆయా గ్రామాలను అభివృద్ధి బాటన నడిపిస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. గ్రామసభల్లో గ్రామానికి అవసరమయ్యే పనులమీద గ్రామస్తులంతా సమగ్రంగా చర్చించాలి. ఒక్కటిగా తీర్మానాలు చేసుకొని అభివృద్ధిని, ప్రగతికి ముందుకు నడిపించే చైతన్యం ఉన్నప్పుడే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమన్నారు. స్వర్ణ పంచాయతీలుగా మారి సంపన్న ఆర్థిక, అభివృద్ధి ప్రగతి సాధించేలా పటిష్టమైన ప్రణాళికను గ్రామస్తులే రూపొందించు కోవలసిన అవసరం ఉందన్నారు. గ్రామ పంచాయతీ మొదటి పౌరుడైన సర్పంచులకు విశిష్టమైన శక్తి, అధికారాలు ఉన్నాయని, దానిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే ప్రతి గ్రామం రాలేగావ్‌సిద్ధిగా మారుతుందని అభిలషించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పవన్ కళ్యాణ్ అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరువారి పల్లె గ్రామంలో నిర్వహించిన గ్రామసభను విశిష్ట అతిథిగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. గ్రామ సర్పంచి కారుమంచి సంయుక్త ప్రారంభించి పంచాయతీ నిధులను, చేయాల్సిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం పంచాయతీలో రూ.38.46 లక్షలతో చేయాల్సిన 43రకాల పనులు గురించి తీర్మానాలను చేశారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరు పోటీలో నిలబడలేని ప్రతికూల పరిస్థితులను ఎదిరించి ఆర్మీ జవాన్ భార్యగా కారుమంచి సంయుక్త పోటీలో నిలవడమే కాకుండా విజయం సాధించడం ఆమె తెగువకు తార్కాణం. ఆమె ధైర్యం నన్ను కదిలించింది. అందుకే గ్రామసభను ఇక్కడ నిర్వహించాలని భావించాం. ఇంట్లో ఆడపిల్ల చదివితే ఆ ఇంటికి వెలుగంటారు. అదే ఆడపిల్ల చదివితే దేశానికీ వెలుగు. పంచాయతీల నుంచే భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగిన ద్రౌపది ముర్ము ప్రస్థానం స్ఫూర్తిదాయకం' అని పవన్ వివరించారు.





- ఆర్థికంగా గ్రామాలు బలోపేతం కావాలి
- సర్పంచులు, ప్రజలే గ్రామాభివృద్ధికి నిర్ణేతలు
- ఒకేరోజు 13,326 గ్రామసభలు ఓ రికార్డు
- కోటిమంది హాజరీ మరో రికార్డు..
- రూ.4500 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- గ్రామాభివృద్ధి పనులపై మరింత చైతన్యం
- వైసీపీ హయాంలో లెక్కాపత్రం లేకుండా పనులు
- భవిష్యత్ అవసరాలకంటూ కొంత భూమి ఉండాలి
- గత సర్కారు హయాంలో భూ సమస్యలు కోకొల్లలు
- త్వరలో గ్రామసభల తరహాలోనే రెవెన్యూ సభలు
- భూకబ్జాదారులపై గూండా యాక్ట్ తెచ్చే యోచన
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఉత్సాహంగా మైసూరువారిపల్లె గ్రామసభ

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యం

ప్రస్తుతం సర్పంచులుగా వైసీపీనుంచి 70 శాతం పైబడి ఉన్నారు. కాని, మేం రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి వైపు అడుగులు వేయాలని సంకల్పించాం. గ్రామాభివృద్ధి బాగుంటేనే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి బాగుంటుందని నమ్ముతాను. దానికి అనుగుణంగానే గ్రామాలను బలోపేతం చేసేందుకు ముఖ్యంగా ఆర్థిక పరిపుష్టి సాధనకు ప్రయాణం మొదలుపెట్టాం. ప్రస్తుతం కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.991 కోట్లు వచ్చాయి. ఎలాంటి కోతలు, మళ్లింపులు లేకుండా పంచాయతీల అకౌంట్లో నిధులను జమచేశాం.స్వర్ణ పంచాయతీలు చేయడానికి ఆర్థికంగా వాటికి బలాన్ని అందించే కార్యక్రమాన్ని, పంచాయతీల్లోని వనరులను ఉపయోగించుకుని ముందుకెళ్లే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వద్ద అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదుగానీ బలమైన సంకల్ప బలం, చిత్తశుద్ధితో కూడిన పాలన ఉంది. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలనే ఆలోచనతో, గ్రామాలకు మళ్లీ పూర్వవైభవం రావాలన్న బలమైనఆశయంతో పని చేస్తున్నామన్నారు.

## గత ప్రభుత్వంలో పెట్టిన ఖర్చులకు లెక్కే తెలీదు

గత వైసీపీహయాంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.41వేల కోట్ల పనులు చేశారు. అయితే వీటికి లెక్కాపత్రం లేదు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే కేవలం రూ.15 వేల కోట్ల పనులు మాత్రమే కనిపిస్తున్నాయి. మిగిలిన నిధులు ఏమయ్యాయో, ఎలా ఖర్చు చేశారో కూడా తెలీదు. దీనికి కారణం ఒక్కటే. గ్రామసభలను నిర్వహించకుండానే ఇష్టానుసారం పనులు చేయడం వల్ల గ్రామాల్లో జరిగిన పనులే చాలాచోట్ల సర్పంచులకు కూడా తెలీని పరిస్థితి ఉంది. రోడ్లు, మౌలిక వసతులు తప్ప ఇతర పనుల జాడ లభించడం లేదు. గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో చేసుకోవాల్సిన పనులు, వాటి ప్రాధాన్యం గురించి చర్చించి తీర్మానాలు చేసినప్పుడే నిధుల వినియోగం మీద స్పష్టత వస్తుందని పవన్ కల్యాణ్ వివరించారు.

## ప్రతీ పని వివరాలు ప్రజలకి తెలిపేలా బోర్డులు

చేసిన పనికి సంబంధించి కాంట్రాక్టరు పేరుసహా పని వివరాలను తెలిపేలా సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని, దీనివల్ల ప్రతి ఒక్కరికీ ఆయా పనుల నాణ్యత,నిధుల ఖర్చు వివరాలు తెలుస్తాయన్నారు. పల్లెలు సుసంపన్నమైతేనే రాష్ట్ర అప్పులను సులభంగా తీర్చే అవకాశం ఉంటుందని, రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ఉద్యాన పంటల రాజధానిగా చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంటుందని, ఆయా ప్రత్యేకతలను ఆదాయ వనరులుగా మారిస్తే కచ్చితంగా గ్రామాల స్వరూపం మారుతుందన్నారు.

## చదువుల నేల రాయలసీమ

రాయలసీమ విద్యల నేల. అత్యధిక గ్రంథాలయా లున్న నేల. ఇక్కడ యువతకు ఉన్న శక్తి అపూర్వం. కర్నూలులో సుగాలి ప్రీతికి అన్యాయం జరిగిందని నేను పోరాటం చేస్తే నాతో లక్షలాదిగా యువత కదిలారు. అన్యాయంపై పోరాడగల నైజం రాయలసీమ యువతకు సొంతం. నేను ఎన్నికల సభలకు రైల్వేకోడూరు వచ్చిన తర్వాత ఇక్కడి యువత స్వాగతం చూసి.. కచ్చితంగా కూటమి ప్రభుత్వం రాబోతోందని బలంగా భావించాను. రాయలసీమ యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పెరగాలి. ఉద్యాన పంటలకు సంబంధించిన పరిశ్రమలు రావాలి. అలాగే మంగంపేట బైరెటీస్ గనుల్లో స్థానిక యువతకు తగిన ప్రాధాన్యత అందేలా చూస్తాం. దీంతోపాటు ఇక్కడి యువత తగిన నైపుణ్యాలను సాధించేందుకు స్కిల్ యూనివర్శిటీ ప్రతిపాదనను సీఎం దృష్టికి తీసుకెళ్తాం. స్థానికంగా ఉపాధి పెరిగితే గల్ఫ్ దేశాలకు వలసలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనా నుభవం గొప్పది. మంచి ఎక్కడున్నా నేర్చుకునేందుకు నిరంతరం తపన పడతాను. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే సమర్థులైన బోలెడుమంది నాయకుల అవసరం ఉంది. దానికి అనుగుణంగానే ముందకెళ్తామని పవన్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ భూములు లేకుండా దోచేశారు

గత ప్రభుత్వంలో కనిపించిన ప్రతి భూమిని దోచుకున్నారు. మైసూరువారిపల్లె గ్రామానికి కేవలం 8 సెంట్ల భూమి మాత్రమే ఉందని తెలిసి ఆశ్చర్య పోయాను. కనీసం భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా భూమి లేకుండా గ్రామానికి అవసరమయ్యే పనులు ఎలా చేసుకుంటాం..? కచ్చితంగా ప్రతి గ్రామంలో అవసరమయ్యే భూములను పంచాయతీకి ఉండేలా చూస్తాం. దాతలు ముందుకు వచ్చి ఆయా పంచాయతీలకు స్థలాలు కేటాయిస్తే, వారికి ప్రభుత్వం, పంచాయతీ తరఫున తగిన గౌరవమిచ్చేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో భూసమస్యలు, భూరికార్డుల మార్పిడి, దౌర్జన్యాలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంలో జరిగిన భూతప్పిదాలు మరెప్పుడూ జరిగి ఉండవు. వీటిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పుడు గ్రామసభలు ఎలా నిర్వహిస్తున్నామో... త్వరలో రెవెన్యూ సభలు నిర్వహించి భూసమస్యలను క్రమపద్ధతిలో పరిష్కరించేలా చూస్తాం. అవసరమైతే ప్రత్యేక కోర్టు ఏర్పాటుకూ ప్రయత్నం చేస్తాం. ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారిపై ప్రత్యేకమైన గూండా యాక్ట్ తీసుకొచ్చేలా సీఎం దృష్టికి, కేబినెట్ దృష్టికి తీసుకెళ్తాను. ప్రతి గ్రామంలోనూ అసలు గ్రామ పంచాయతీకి, ప్రభుత్వానికి సంబంధించిన భూములు ఏమయ్యాయో చర్చిస్తే, అసలు వాస్తవాలు బయటకు వస్తాయి. దీనిపై అందరిలో చైతన్యం రావాలి. ప్రతి అభివృద్ధి పనికి దాతలను సహాయం చేయాలని కోరడం కాదు. అసలు పంచాయతీకి తగిన భూములుంటేనే భవిష్యత్తు అభివృద్ధి సాధ్యమని పవన్ వివరించారు.

## ఏటా 4 గ్రామసభలు నిర్వహించాలి

ప్రతి పంచాయతీ ఏటా నాలుగు గ్రామ సభలు నిర్వహించాలని పవన్ కోరారు. అక్కడే మొత్తం గ్రామాల్లో జరగాల్సిన పనులపై చర్చ జరగాలని, దేనికి ప్రాధాన్యమివ్వాలి.. ఏ పని చేస్తే గ్రామానికి మేలు జరుగుతుందనే దానిపై ప్రతి ఒక్కరూ మాట్లాడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, మహిళలు గ్రామసభల్లో అధికంగా పాల్గొని భవిష్యత్తు అవసరాలు, గ్రామానికి కావాల్సిన సదుపాయాలపై చర్చించి పనులు జరిగేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రజల మధ్యనే, ప్రజల ఆమోదంతోనే గ్రామసభల్లో తీర్మానాలు చేయాలి. ప్రతి గ్రామసభకు తప్పనిసరిగా అంతా హాజరుకావాలి. ఈ సంప్రదాయం విధిగా అమలయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి. జరిగే పనులను కూడా ఆయా గ్రామ పంచాయతీ ప్రజలే పర్యవేక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. పనులెంత నాణ్యంగా జరుగుతున్నాయి... అవసరం మేరకు పనులున్నాయా అనేది ప్రజలే చూసుకోవాలని, పంచాయతీలకు అత్యంత తక్కువ భూమి ఉందని తెలుసుకొని, తన సొంత భూమి 10 సెంట్లను ఇవ్వడానికి ముందుకు వచ్చిన కారుమంచి నారాయణను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.

## మైసూరువారిపల్లె అవసరాలను తీరుస్తాం

మైసూరువారిపల్లెలో ఉన్న కీలకమైన సమస్యలను తీర్చేలా దృష్టి పెడతామని పవన్ హామీ ఇచ్చారు. పాఠశాలకు ఆటస్థలం, కోల్డ్ స్టోరేజీ, అరటి పంటలకు రబీ బీమా అమలు, వాగుకు రక్షణ గోడ వంటివి తీరేలా చేస్తామన్నారు. పండ్లకు రాజధాని చేసి.. ఇక్కడకు పరిశ్రమలు వచ్చేలా చూస్తాం. స్థానిక యువతకు స్కిల్స్ శిక్షణ ఇచ్చి ఉన్నతంగా తయారు చేస్తాం. అలాగే సర్పంచి కారుమంచి సంయుక్త చెప్పిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్వర్ణ పంచాయతీల్లో భాగంగా గ్రామాలకు డిజిటల్ సేవలను తీసుకొస్తామన్నారు. కేంద్రం ఆగస్టు 15న దేశంలోని 2.7 లక్షల గ్రామాల్లో స్థానిక భాషలో సాఫ్ట్‌వేర్ ఉపయోగించుకునేందుకు అవకాశం ఇచ్చిందని, దీన్ని ఉపయోగించుకొని ఆపథకాన్ని గ్రామ పంచాయతీలకు అనుసంధానం చేస్తామన్నారు. ఇటీవల చేసిన పంచాయతీ డిక్లరేషన్ పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని పవన్ హామీ ఇచ్చారు.

గ్రామ సభలో రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, అరణి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ నైదియా దేవి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో పండువలా..

దేశంలో ఎన్నడూ లేనట్టు నిర్వహించిన గ్రామ సభల్లో రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో కోటిమంది పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పండుగలా దీన్ని నిర్వహించాం. ఇక్కడ తీసుకున్న నిర్ణయాలు అంతేవేగంగా అమలయ్యేలా చూస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో పాటు ప్రజాప్రతినిధులంతా సభల్లో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని సచివాలయాలకు మహిళలు నిర్భయంగా వెళ్లేలా, మహిళా ఫ్రెండ్లీ వ్యవస్థను తీసుకొస్తాం. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.991 కోట్లను పంచాయతీల ఖాతాల్లో వేసిన తర్వాతే, ఏంపనులు చేయాలనే దానిపై సభలు నిర్వహిస్తున్నాం. ఆ డబ్బుతోనూ గ్రామాలకు అవసరమైన పనులు చేసుకునే వీలుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని రక్షించిన యువతరం, మహిళలకు గొప్పశక్తి ఉంది. వారు పుట్టిన గ్రామాలను, రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రేమించాలి. వారు శక్తివంతులుగా, చైతన్యవంతులుగా మారితేనే మళ్లీ పంచాయతీలను పచ్చగా పరిఢవిల్లుతాయి. గొప్పగా మారతాయని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

# ప్రజాభాగస్వామ్యంతో పారదర్శకంగా ఉపాధి పనులు

## - మాకవరం గ్రామసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు





నర్సీపట్నం(చైతన్యరథం): ప్రజా భాగస్వామ్యంతో గ్రామాల్లో ఉపాధి పనుల నిర్వహణ కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నిర్వహించిన గ్రామసభల్లో భాగంగా మాకవరపాలెం పంచాయతీలో నిర్వహించిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. స్పీకర్ హెూదాలో మొదటి సారిగా మాకవరపాలెం వచ్చిన ఆయనకు గ్రామ సర్పంచ్, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఆసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 13,326 పంచాయతీల్లో ఒకే రోజు ప్రారంభమైన గ్రామసభల్లో రికార్డు స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికిపైగా ప్రజలు పాల్గొన్నారన్నారు. తాను పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు ఈ గ్రామసభల కార్యక్రమాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, ఈ గ్రామ సభల ద్వారా 87రకాల పనులను ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టేందుకు అవకాశం లభించిందని చెప్పారు. 54లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన జరుగుతోందని అయ్యన్న వివరించారు. పంచాయతీ పరిధిలోని వారంతా కూర్చొని గ్రామాభివృద్ధిపై నిర్ణయాలు తీసుకోవడం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో, పారదర్శకంగా నిధులు వినియోగించుకోవడం అనే లక్ష్యంతో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనుల కోసం ఈ నిధులు వినియోగించుకోవాలని సూచించారు.గత ప్రభుత్వంలో పంచాయతీలకు ఎటువంటి నిధులు ఖర్చు చేయలేదని విమర్శించారు. అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు వినియోగించేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు.

సర్పంచ్ అల్లంపల్లి శిరీష మాట్లాడుతూ,గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన గ్రామసభలు వేరు.. ఈ గ్రామ సభ వేరు అన్నారు. మాకవరపాలెం మేజర్ పంచాయతీలో ఇంత ఘనంగా గ్రామసభ జరగడం తమ అదృష్టం అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో హెచ్.వి. జయరాం, డి.ఎల్.పి.ఓ. ఎస్.ఎస్.ఎన్. మూర్తి,తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో సిహెచ్. సీతామహాలక్ష్మి, ఎక్స్ జెడ్పీటిసి ఉత్తర శేషకుమార్, ఎంపీటీసీ ఆర్. సర్వేశ్వర రావు, రాచపల్లి ఎంపీటీసీ ఆర్వి పాత్రుడు, వైస్ సర్పంచ్ లాలం రాము, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు, ఎక్స్ వైస్ ఎంపీపీ ఉబ్బలెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

---

# బంగారు పల్లెలు లక్ష్యం!

## రాష్ట్ర గనులు భూగర్భ వనరుల మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్య రథం): రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీలను రూ.4,500 కోట్ల రూపాయల వ్యయంతో స్వర్ణ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఆబ్కారి మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. శుక్రవారం మచిలీపట్నం మండలంలోని భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ గ్రామసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అలాగే, స్వాతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ దార్శనికుడు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు, ఆశయ సాధకుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామాల్లో సభలు నిర్వహించి దేశంలోనే చరిత్ర సృష్టించామన్నారు. ప్రతి పల్లెనూ స్వర్ణ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామ పంచాయతీలో సిమెంట్ రహదారులు, మురికి కాలువలను నిర్మించి సరైన మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయనున్నామన్నారు. గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజలంతా భాగస్తులై సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం కింద మంజూరయ్యే నిధులను సక్రమంగా గ్రామాభివృద్ధికి వెచ్చించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాకు రూ.160 కోట్ల ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయని, ఆ నిధులను పెద్దఎత్తున రహదారులు, మురికి కాలువల నిర్మాణానికి సద్వినియోగం చేస్తున్నామన్నారు. అందులో మచిలీపట్నం సెగ్మెంట్‌లో రూ.30కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. భోగిరెడ్డిపల్లి గ్రామంలో రూ.26 లక్షలతో 719 మీటర్ల మురుగునీటి కాల్వ నిర్మిస్తామన్నారు. రాబోయే రెండుమూడేళ్లలో అన్ని గ్రామాల్లోనూ సిమెంటు రహదార్లు నిర్మిస్తామన్నారు. బందరు మండలంలో ఇంటింటికి కుళాయిల ఏర్పాటుకు జల జీవన్ మిషన్ కింద కేంద్రం రూ.220 కోట్లు కేటాయించిందన్నారు. గ్రామంలో మంచినీటి ఎద్దడి లేకుండా 100 నుంచి 150 ఎకరాల అనువైన స్థలాన్ని గుర్తించి చెరువును ఏర్పాటు చేయించేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని భోగిరెడ్డిపల్లి, గౌడపాలెం, రామకంఠం గ్రామాల్లో 7.10కోట్ల రూపాయలతో మంచినీటి పైపులైను వేసి ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద దాదాపు 65 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రహదారులను నిర్మిస్తామన్నారు. ప్రతి ఇంటికి విద్యుత్తు, మంచినీటి కుళాయిలు, మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని, అన్ని గ్రామాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా పరిశుభ్ర వాతావరణం కల్పిస్తామని, ఇందులో భాగంగా చల్లపల్లిలో మాదిరిగా చెత్త నుండి సంపద కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరుస్తామన్నారు. అదేవిధంగా పేదవర్గాల ప్రజలకు ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ కార్పొరేషన్ తదితర కార్పొరేషన్ల ద్వారా ఆదాయ మార్గాలను చూపించి వారికి ప్రభుత్వం చేయూతని అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు.

పశువులకు నీడనిచ్చే విధంగా పశువుల కొట్టాలను గోకులాల ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం రెండు పశువులకు 1.15 లక్షల రూపాయలు, 4 పశువులకు 1.85 లక్షలు రూపాయలు, 6 పశువులుంటే 2.30లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, అందులో పదిశాతం లబ్ధిదారుని వాటా ఉంటుందన్నారు. అలాగే గొర్రెల పెంపకం కింద 20 గొర్రెలకు గాను 1.30లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని, అందులో 91 వేల రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఉంటుందన్నారు.అదేవిధంగా కోళ్ల పెంపకంలో భాగంగా 100 కోళ్లకు 87 వేల రూపాయలు యూనిట్ కింద 60 వేల రూపాయలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఎన్జీటీ ఆదేశాల మేరకు రీచ్‌ల వద్ద ఇసుకను తీసే పరిస్థితి లేదని, ఇసుకను జిల్లాలో వచ్చే అక్టోబర్ 15 నుండి పూర్తిస్థాయిలో ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి ఉంచుతామన్నారు.ప్రజలు కేవలం రవాణా, లోడింగ్ చార్జీలు భరిస్తే చాలన్నారు.

చిన్నాపురం గ్రామంలో ప్రస్తుతం రూ.2.90 కోట్ల వ్యయంతో 6 కిలోమీటర్ల మురికి కాల్వల నిర్మాణం చేపట్టామన్నారు. అలాగే రూ.12.25 కోట్లతో సిమెంట్ రహదారులు, స్మశాన వాటికలు తదితర అభివృద్ధి పనులు చేపడతామన్నారు. రూ.17.08 లక్షల రూపాయలను మంచినీటి వ్యవస్థ ఏర్పాటుకు ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. అనంతరం ఆయా గ్రామ ప్రజల సమస్యలను మంత్రి తెలుసుకుని, సానుకూలంగా పరిష్కరిస్తామని అర్జీలు స్వీకరించారు. మంత్రి వెంట జెడ్పీ సీఈఓ ఆనంద్‌కుమార్, డీపీవో నాగేశ్వర్ నాయక్, భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం సర్పంచులు గరికపాటి శ్రీరాములు, గోపాల్‌రావు, స్థానిక ప్రముఖుడు బండి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు గొర్రెపాటి గోపీచంద్, రొండి కృష్ణ,మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలకు పండుగ!

- ఊరూరా విజయవంతంగా గ్రామ సభలు
- 13,326 పంచాయతీల్లో ఒకే రోజు నిర్వహణ
- రికార్డు స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న కోటి మందికిపైగా ప్రజలు
- రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి పనులకు తీర్మానాల ఆమోదం
- 54 లక్షల కుటుంబాలకు ఉపాధి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో శుక్రవారం పండుగ వాతావరణం కనిపించింది. ఊరూరా ఒకే రోజు గ్రామసభలు నిర్వహించారు. 13,326 పంచాయతీల్లో ఉదయం నుంచే గ్రామసభలు విజయవంతంగా మొదలయ్యాయి. రికార్డు స్థాయిలో రూ.4500కోట్లు విలువైన పనులకు ఈ గ్రామ సభల్లో ఆమోదం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డా.బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వాన పల్లిలో మధ్యాహ్నం నుంచి గ్రామసభలో పాల్గొన్నా రు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఉదయం అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండ లం మైసూరివారిపల్లె పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.38.46 లక్షల విలువైన 43 పనులకు ఆమోదం తెలిపారు.

**ప్రజాస్వామ్య స్ఫూర్తితో... పారదర్శకతతో**

పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లోనూ ఒకే రోజు గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలో సభలు నిర్వహించారు. వీటిలో కోటి మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. తమ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులకు తీర్మానాలు చేసుకొని ఆమోదించుకున్నారు. రూ.4500 కోట్లు విలువైన పనులకు నేటి గ్రామ సభల్లో ఆమోదం లభించింది. ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ ల్లో కోటి మందికిపైగా ప్రజలు భాగస్వామ్యంతో రూ.4,500 కోట్లు విలువైన పనులకు ఆమోదం చేసుకోవడం ప్రపంచ స్థాయి రికార్డుగా నిలుస్తుంది.

ఈ గ్రామ సభల ద్వారా 87 రకాలైన పనులకు ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టేందుకు అవకాశం లభించింది. 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన జరుగుతుంది. పంచా యతీ పరిధిలోని వారంతా కూర్చొని గ్రామాభివృద్ధి మీద నిర్ణయాలు తీసుకొనేలా, ప్రజాస్వామ్య స్ఫూర్తి తో, పారదర్శకంగా నిధులు వెచ్చించుకొనేలా గ్రామ సభలను నిర్వహించారు.

# మరో ఫార్మా ఫ్యాక్టరీలో ప్రమాదం

## అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

- క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశం
- నలుగురికి గాయాలు, ఆసుపత్రిలో చికిత్స
- బాధితులను పరామర్శించిన హోం మంత్రి అనిత, ఎంపీ రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల

అనకాపల్లి, అమరావతి: అనకాపల్లి జిల్లాలో మరో ప్రమాదం జరిగింది. పరవాడ.. జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్ సంస్థలో రసాయనాలు కలుపుతుండగా నలుగురికి గాయాలయ్యాయి. గురువారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను హుటాహుటిన విశాఖలోని ఇండస్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పరిశ్రమ బి-బ్లాక్ లోని మొదటి అంతస్తులో ఈ ఘటన చోటు చేసుకుంది. 6 కిలోలీటర్ల రియాక్టర్లో కెమికల్ నింపి చార్జింగ్ చేస్తుండగా రసాయనం ఒక్కసారిగా పొంగి పైకప్పునకు తగిలి కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో ఝార్ఖండ్‌కు చెందిన లాల్సింగ్, కోహర్, రోస, విజయనగరానికి చెందిన కెమిస్ట్ సూర్యనారాయణకు గాయాలయ్యాయి. ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను అనకాపల్లి ఎంపీ సి.ఎం.రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పరామర్శించారు.



ఈ ఘటనపై సీఎం చంద్రబాబు అధికారులతో మాట్లాడారు. బాధితులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఘటన గురించి, బాధితులకు అందుతున్న సాయంపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం పంపాలని అధికారులను ఆదేశించారు. హోంమంత్రి, ఇతర ఉన్నతాధికారులను వెంటనే అక్కడికి వెళ్లాలని ఆదేశించారు. దీంతో హోంమంత్రి అనిత ఇండస్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఇటీవల ఇదే జిల్లా అచ్యుతాపురం సెజ్లోని ఫార్మా పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రకేసరి జయంతి

అమరావతి(చైతన్యరథం): ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని కార్యక్రమం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిరవహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఆ కార్యక్రమంలో నాయకులు ఏవి రమణ, పరుచూరి కృష్ణ, చప్పిడి రాజశేఖర్, పేరయ్య, రాజేంద్రప్రసాద్, శంకర్ నాయుడు, సుభాషిని, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.



## మలేషియాలో ప్రమాదం, కుప్పం మహిళ గల్లంతు

- ఘటనపై ఆరా తీసిన సీఎం చంద్రబాబు
- బాధిత కుటుంబానికి సాయంపై హామీ

అమరావతి(చైతన్యరథం): కుప్పం మున్సిపాలిటీ అనిమిగానిపల్లికి చెందిన జి.పళనికుమార్తె విజయలక్ష్మి(40) మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగిన ప్రమాదంలో గల్లంతయ్యారు. కొద్ది రోజుల క్రితం మలేషియా వెళ్లిన ఆమె ఉదయం రోడ్డుపై నడుస్తూ వెళుతున్న సమయంలో రోడ్డు హఠాత్తుగా కుంగిపోవటంతో విజయలక్ష్మి ఒక్కసారిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో పడిపోయారు. స్థానిక అధికారులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆమె ఆచూకీ దొరకలేదు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీశారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అవసరమైన సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. సీఎం సూచనల మేరకు బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ శ్రీకాంత్ కలిసి ధైర్యం చెప్పారు.



## టంగుటూరి ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- రాష్ట్ర మంత్రి ఎస్.సవిత పిలుపు**

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయ సాధనకు ఐక్యంగా కృషి చేద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. టంగుటూరి జయంతి సందర్భంగా తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి మంత్రి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యోద్యమంలో టంగుటూరి ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారన్నారు. సైమన్ గో బ్యాక్ ఉద్యమంలో ముందుండి పోరాడారన్నారు. తుపాకులు ఎక్కుపెట్టిన బ్రిటీష్ సైనికులకు తన గుండెను చూపి, దమ్ముందే కాల్చండి అని ఎదురొడ్డి నిలిచిన ధీశాలి ప్రకాశం పంతులు అని ఆమె కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో మూడేళ్ల జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. తొలి భాషాప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్రానికి ఆయన మొదటి ముఖ్యమంత్రిగా సేవలందించారన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీకి ముఖ్యమంత్రిగా కూడా ప్రకాశం పంతులు పనిచేశారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు ప్రకాశం జిల్లా ఒంగోలు వాసి కావడం ఎంతో గర్వకారణమన్నారు. టంగుటూరి జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో పలు పథకాల పేర్ల మార్పు

**ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం**

అమరావతి(చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.పాఠశాల విద్యాశాఖలో అమలు చేస్తున్న పలు పథకాలకు పేర్లను మార్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వంలో పథకాలకు అన్నింటికీ జగన్ పేరు పెట్టుకోవడం తో ప్రజల్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆటువంటి పథకాలకు జగన్‌రెడ్డి పేర్లను తొలగిస్తోంది. ఈ క్రమంలోనే జగనన్న అమ్మ ఒడి పథకం పేరును తల్లికి వందనంగా, జగనన్న విద్యాకానుక పథకం పేరును సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రగా, జగనన్న గోరుముద్ద పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా, మనబడి-నాడు నేడు పథకం పేరును మన బడి-మన భవిష్యత్‌గా మారుస్తూ ఏపీ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీటితో పాటుగా జగనన్న ఆణిముత్యాలు పథకం పేరును అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారా లుగా, స్వేచ్ఛ పథకం పేరును బాలికా రక్షగా మార్చింది. పేర్లు మారుస్తూ గతంలోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ విద్యా శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. జగన్‌రెడ్డి పేర్ల తొలగింపుతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మాచర్ల మున్సిపాలిటీ టీడీపీ కైవసం

మాచర్ల: పల్నాడు జిల్లాలోని మాచర్ల మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. వైసీపీ నుంచి 16 మంది కౌన్సిలర్లు శుక్రవారం టీడీపీలో చేరారు. కొత్త చైర్మన్ ఎన్నికకు వీలుగా వారం క్రితం మున్సిపల్ చైర్మన్ ఏసోబు రాజీనామా చేశారు. దీంతో వైస్ చైర్మన్‌గా ఉన్న పోలూరు నరసింహారావును శుక్రవారం కౌన్సిలర్లందరూ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అనంతరం చైర్మన్‌గా నరసింహారావు ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నరసింహారావు టీడీపీలో చేరారు.

## నేడు సీఎం చంద్రబాబు ప్రజావినతుల స్వీకరణ రద్దు

**అర్జీలు స్వీకరించనున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు**

మంగళగిరి(చైతన్యరథం): ప్రతి శనివారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించే ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం అనివార్య కారణాల వల్ల ఈ వారం రద్దయింది. ఆయన స్థానంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్‌బాబు, దువ్వారపు రామారావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. ఈ మార్పును ప్రజలు, పార్టీ శ్రేణులు గమనించాలని కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ఒక ప్రకటనలో కోరారు.

## సీఎస్, డీజీపీకి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు

- అచ్యుతాపురం ఘటనపై సుమోటోగా విచారణకు స్వీకరణ
- ఎఫ్ఐఆర్, పరిహారం పంపిణీ వివరాలు సమర్పించాలి
- బాధ్యులైన అధికారులపై ఏమేం చర్యలు తీసుకున్నారు
- రెండువారాల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి(చైతన్యరథం): అనకాపల్లి జిల్లాలో అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలి 17మంది కార్మికులు మరణించిన ఘటనపై మీడి యాలో వచ్చిన వార్తలను జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా విచారణకు స్వీక రించింది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా బాధితుల 'జీవించే హక్కు' ఉల్లంఘనకు గురైనట్లు మీడి యాలో వచ్చిన వార్తల్లోని అంశాలు సూచిస్తున్నాయని జాతీయ కమిషన్ గుర్తించింది. భద్రత నియమాలు, చట్ట పరమైన నిబంధనలను పరిశ్రమ యజమాన్యం ఖచ్చితం గా పాటించిందా? సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తు న్నారా, లేదా? అన్న అంశాలపై సమగ్ర దర్యాప్తు చేయా లని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డీజీపీకి నోటీ సులు జారీ చేసింది. రెండువారాల్లో వివరణాత్మకంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఎఫ్ఐ ఆర్ స్థితి,గాయపడినవారికి వైద్యసేవలు, నష్టపరి హారం పంపిణీ, గాయపడిన/చనిపోయిన కార్మికుల కుటుంబా లకు అందించిన పరిహారం వివరాలు, బాధ్యులైన అధి కారులపై తీసుకున్న చర్యల వివరాలు ఇవ్వాలని సూచించింది.

## తిరుమలలో బంగారు కొండలు

- 25 కిలోల బంగారం ధరించి శ్రీవారి దర్శనానికి
- అందరినీ ఆకర్షించిన ముగ్గురు కుటుంబ సభ్యులు

తిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో ముంబయికి చెందిన ఓ కుటుంబ సభ్యులు శుక్రవారం అందరి దృష్టిని ఆకర్షించారు. భారీగా బంగారు ఆభరణాలు ధరించి జిగేల్మని మెరిసిపోయారు. వారి ఒంటిపై దాదాపు 25కిలోల బంగారం ఉన్నట్లు అంచనా. ఇద్దరు 10 కేజీల చొప్పున, మరొకరు 5 కేజీల చొప్పున దాదాపు రూ.15 కోట్ల విలువైన బంగారం ధరించి శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఈ ఉదయం శ్రీవారి దర్శనం అనంతరం వారు ఆలయం వెలుపలికి రాగా అందరి కళ్లు వాళ్లపైనే అంటే అతిశయోక్తి కాదు. ఆలయం ఎదుట భక్తులు వారిని ఆశ్చర్యంగా తిలకించి సెల్ఫీలు దిగారు. కొందరు ఫొటోలు తీసుకుంటే, మరికొందరు వీడియోలు తీశారు. వారి రక్షణ కోసం సుమారు 15 మంది సెక్యూరిటీ సిబ్బంది రావడం విశేషం.



నవంబర్ 19, 2021లో సంభవించిన వరద ఉధృతికి అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడంతో పులపుత్తూరు, మందపల్లి, తోగూరుపేట, శేషమాంబపురం, తాళ్లపాక, గుండ్లూరు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. అప్రాంతాలు తీవ్రంగా నష్టపోయినా గత పాలకులు పట్టించుకోలేదు. ఆ గ్రామాల ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయలేదు కూడా. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం గ్రామసభకు హాజరైన అనంతరం.. పులపుత్తూరు గ్రామంవెళ్లి బాధిత ప్రజలను కలిశారు. ఆయా గ్రామాల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకుని.. అనాటి ఘటనకు సంబంధించిన ఫోటోలను పవన్ పరిశీలించారు.

# రోడ్లపై నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోండి

- తాగునీరు, రోడ్లు, పార్కులు, వీధి దీపాలపై దృష్టిపెట్టాలి
- అనుమతి లేని లేఅవుట్లపై కఠినంగా వ్యవహరించండి
- రోడ్లపై పశువులు, పందులు, కుక్కల సంచారం కనిపించొద్దు
- సెంట్రల్ డివైడర్లపై ప్రకటనల బోర్డులను అనుమతించవద్దు
- మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లతో మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి(చైతన్యరథం): వర్షాకాలంలో రోడ్లపై ఎక్కడా నీరు నిల్వలేకుండా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని మున్సిపల్ కార్పొరేషన్‌ల కమిషనర్లకు పుర పాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ ఆదేశిం చారు. డ్రైన్‌లలో పూడిక లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంచేయాలని సూచించారు.విజయవాడతో సహా పలు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లతో సీడీఎంఏ కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగూరు నారాయణ సమీక్షించారు. వర్షాకాలంలో తీసుకోవా ల్సిన జాగ్రత్తలు,కార్పొరేషన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. విజయవాడలో కురి సిన వర్షానికి రోడ్లపై భారీగా నీరు నిలవడానికి గల కారణాలపై కమిషనర్ ధ్యానచంద్రను అడిగి తెలుసు కున్నారు. విజయవాడతోపాటు ఇతర కార్పొరేషన్లలో రోడ్లపై నీరు నిల్వలేకుండా తగినచర్యలు చేపట్టాలని సూచిందారు.అన్ని మున్సిపాలిటీల్లో రోడ్లు, తాగు నీరు, మురుగు కాలువలు, పార్కులు, వీధి దీపాలపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు.పెనాల్టీ తక్కువగా ఉందన్న ఉద్దేశంతో లేఅవుట్‌లకు ముం దుగా అనుమతి తీసుకోవడం లేదని, అటువంటి వాటికి భారీగా పెనాల్టీ విధించే ఆలోచన చేస్తామ న్నారు. లేఅవుట్‌ల అనుమతుల విషయంలో కఠినం గా వ్యవహరించాలని కమిషనర్లను ఆదేశించారు.

పట్టణాల్లో కొళాయి కనెక్షన్‌ల సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో రోడ్లపై పశువులు, పందులు కనపడకూడకుండా చర్యలు చేపట్టాలన్నా రు. వచ్చే 15 రోజుల్లోగా అన్ని మున్సి పాలిటీలు, కార్పొరేషన్‌లలో రోడ్లపై పశు సంచారం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సెప్టెంబర్ 30 నాటికి పందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక వీధి కుక్కలకు త్వరితగతిన స్టెరి లైజేషన్ ఆపరేషన్లు చేయించడంతో పాటు పెంపుడు కుక్కలు వీధుల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెంట్రల్ డివైడర్‌లలో ఎలాంటి వాణిజ్య ప్రకటనల బోర్డులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. చెత్త శుద్ధి నిర్వహణ, పార్కుల నిర్వహణపైనా సూచనలు చేశారు. పేదల గృహాల కోసం నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ డైరెక్టర్ హరినారాయణన్, టిడ్కో ఎండీ సాయికాంత్ వర్మ, మెప్మా ఎండీ తేజ్ భరత్, టౌన్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ విద్యుల్లత, ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాలకృష్ణారెడ్డితో పాటు విశా ఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, కాకినాడ,నెల్లూరు,తిరుపతి కమిషనర్లు పాల్గొన్నారు.

### అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల ద్వారా అభి వృద్ధి పనులు వేగవంతం చేయాలని మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. రాష్ట్రంలోని 19 పట్టణాభివృద్ధి సంస్థల (యూడీఏ)అధికారులతో సమీక్షించారు. ఒక్కొక్క పట్టణాభివృద్ధి సంస్థ వారీగా చేపడుతున్న కార్యక్రమాలు, ఆదాయ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారు లు మంత్రికి వివరించారు. రాబోయే రోజుల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలనే దానిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనధికార లే అవుట్లు, భవన నిర్మాణాలకు అనుమతులపై చర్చించారు. అను మతులు లేకుండా వేస్తున్న లే అవుట్‌ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అటువంటి వాటికి ఎలాంటి మౌలిక వసతులు కల్పించరనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అర్బన్ డెవలప్‌మెంట్ పరిధిలోని మున్సిపాలిటీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఉడా నిధులతో చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీ గోపాలకృష్ణ రెడ్డితో పాటు 19 పట్టణాభివృద్ధి సంస్థల అధికారులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్ల అసోసియేషన్ ప్రతినిధుల వినతిపత్రం

మున్సిపల్ కమిషనర్ల అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారాయణను కలిసి వినతి పత్రం అందశా రు. అధికారులకు శాఖాపరంగా ఉన్న ఇబ్బందులను వివరించారు. మున్సిపల్ కమిషనర్లుగా ఇతర శాఖ ల వారిని నియమించవద్దని కోరారు. ఇతర శాఖల ఉద్యోగులను మున్సిపల్ శాఖలో కలపవద్దని, మెప్మా పీడీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల వీసీ పోస్టులకూ ఇతర శాఖల ఉద్యోగులను నియమించ వద్దని విన్నవించారు. మున్సిపల్ కమిషనర్లకు ప్రమో షన్‌లను ఇవ్వాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ గౌరవ ఛైర్‌పర్సన్ కె.శివ పార్వతి, ప్రధాన కార్యదర్శి బాలస్వామి, రవీంద్ర బాబు, అనురాధ ఉన్నారు.

# కొత్త ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టిపెట్టాలి

- సమగ్ర శిక్షా ఏఎస్పీడీ శ్రీనివాసులురెడ్డి పిలుపు
- విజయవాడలో ఘనంగా 'నేషనల్ స్పేస్ డే'



అమరావతి (చైతన్య రథం): విజ్ఞాన ప్రయోగాల విషయంలో అన్ని దేశాలకంటే భారతదేశాన్ని ముం దుంచాలని సమగ్ర శిక్షా ఏఎస్పీడీ కెవి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. ప్రాచీనకాలంలో ఖగోళ శాస్త్రంపై ఆర్యభట్ట, భాస్కరాచార్యవంటి ఎందరో మహనీయులు ప్రయోగాలు చేశారని,ఆధునిక కాలంలో ఏపీజే అబ్దుల్ కలాం,విక్రం సారాభాయ్, కల్పనా చావ్లా వంటి వారిని ఆదర్శంగా తీసుకొని భావితర శాస్త్రవేత్తలుగా విద్యార్థు లను తీర్చిదిద్దాలని ఉపాధ్యా యులను కోరారు. ప్రాచీన భారతదేశంలో వేదాల్లో, పురాణాల్లో సైన్స్ గురించి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు.

పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్షాఆధ్వర్యంలో శుక్ర వారం విజయవాడ నగరశివారు ధనేకుల ఇంజి నీరింగ్ కళాశాలలో జాతీయ ఖగోళ దినోత్సవం (నేష నల్ స్పేస్ డే) సందర్భంగా 'అంతరిక్షయానంలో భారతదేశ పురోగతి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఏఎస్పీడీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో స్టెమ్, అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ద్వారా సైన్స్ అభివృద్ధికి కృషి చేస్తు న్నామన్నారు. విద్యార్థులు పాఠశాలల్లోని ప్రయోగశాల లను సద్వినియోగపరచుకోవాలన్నారు. వాతావారణ మార్పులకు అనుగుణంగా జీవన విధానాలను మార్చు కోవాలని, మానవాళి పర్యావరణ కాలుష్యం నుండి రక్షించడానికి కొత్త ఆవిష్కరణలు సృష్టించాలన్నారు. అనంతరం బెల్ మాజీ జనరల్ మేనేజర్ డాక్టర్ డీకేఆర్కే వరప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం ఏ అంశా న్నయినా ఇంటర్నెట్‌లో తెలుసుకునే అవకాశం ఉంది. నేటితరం స్పేస్‌కు సంబంధించిన అంశాలపై మరింత అవగాహనపరచుకోవాలన్నారు. విద్యార్థులకు అంకితం భావంతో బోధిస్తే ఉపాధ్యాయులు వారి మనసులో ముద్ర పడిపోతారని అన్నారు. ఆత్మీయ అతిథిగా హాజ రైన కృష్ణా జిల్లా డీఈవో తాహేరా సుల్తానా మాట్లాడు తూ.. జీవితంలో ప్రతి అంశం సైన్స్‌తో ముడిపడి ఉందన్నారు. గొప్ప గొప్ప ఆవిష్కరణలు చేసే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. తొలుత ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సి పల్ కడియాల రవి, సమగ్ర శిక్ష డిప్యూటీ డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, లెక్చరర్ రావి అరుణ, గుడివాడ డీవైఈవో పద్మారాణి, డైట్ విశ్రాంత ప్రిన్సిపాల్ జివిఆర్ ఆంజనేయులు, దీక్షా సమన్వయకర్త టి.ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ విధ్వంస పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం

## ◆ ఏడిద గ్రామసభలో ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): వైసీపీ విధ్వంస పాలనలో పంచాయతీ వ్యవస్థ, ప్రజా సంక్షేమం నిర్వీర్యం అయిందని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. మండపేట మండలం, ఏడిద గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా నిర్ణయాలకు గ్రామసభలతో శ్రీకారం చుట్టి వారికి జవాబుదారీగా ఉండాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జగన్ పాలనలో సర్పంచులను సైతం లెక్కచెయ్యని దుస్థితిని చూశామని అన్నారు. కేంద్రం గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులను సైతం మాజీ సీఎం స్వాహా చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. జగన్ ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో ఒక సీసీ రోడ్డు కూడా వేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులతో గ్రామాల దశ మారిపోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో చేయవలసిన పనులు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఏడిద గ్రామంలో ఎప్పటినుండో సమస్యగా ఉన్న దేవుడు కాలనీలోని డ్రైన్లు అభివృద్ధి చేసేందుకు సుమారు రూ.1.48 కోట్లు నిధులతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అలాగే రూ. 60 లక్షలతో ఏడిదలో వివిధ చోట్ల సీసీ రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు ఆమోదించామన్నారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యమని తమ ప్రభుత్వం ఈ గ్రామ సభలను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామసభల ద్వారా ప్రజలందరికీ ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించి నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో గ్రామాలకు మహర్దశ ఖాయం

## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో పంచాయితీల్లో బ్లీచింగ్ చల్లే పరిస్థితులు లేని దశ నుండి గ్రామాలు నూతన హంగులు సంతరించుకునే పరిస్థితి చంద్రబాబు పాలనలో వచ్చిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. జగన్మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో పంచాయతీలకు చెందాల్సిన రూ.13వేల కోట్లు తన సొంత ఖాతాకు మళ్లించుకుని గ్రామాలకు ద్రోహం చేశాడని మండిపడ్డారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లను నిర్మించారని, జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నరకప్రాయమైన గుంతల రాజ్యాన్ని పరిచయం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నుండి వచ్చిన రూ.990కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా రూ.500కోట్లు మొత్తం రూ.1,490కోట్లను గ్రామ పంచాయతీల ఖాతాలకు జమ చేయడం శుభసూచికమన్నారు. రామన్న కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 17,500కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించేందుకు చంద్రబాబు నేతృత్వంలో ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయని, గ్రామాల్లో మురుగు నీటి సమస్య పరిష్కారం కోసం ఏకంగా 10వేల కిలోమీటర్ల డ్రైనేజీల నిర్మాణానికి చంద్రబాబు మార్గాన్ని సుగమం చేశారని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలు నిర్మిస్తే.. జగన్మోహన్ రెడ్డి వాటిని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మార్చాడని కన్నా లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామసభలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలు

## ◆ఎన్డీఏ కూటమి పాలనలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం

## ◆ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు (చైతన్యరథం): గ్రామసభల ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారానికి మార్గం సుగుమం అవుతుందని ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి వ్యాఖ్యానించారు. కోవూరు పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత పాలకులు విస్మరించిన ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలకు శ్రీకారం చుట్టారన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేస్తానన్న ఎన్డీయే కూటమి ఎన్నికల నాటి అమలులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. అభివృద్ధికి గ్రామ స్థాయిలో పునాదులు పడితేనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామసభల ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ గ్రామసభల ద్వారా ప్రజావసరాలను గుర్తించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. తన దృష్టికి వచ్చిన సమస్యలనుఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానన్నారు.

### టంగుటూరి త్యాగం చిరస్మరణీయం

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం చిరస్మరణీయమని, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పూలమాల వేసి అంజలి ఘటించారు. కోవూరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ వేదిక పై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రకాశం పంతులు, మహాత్మా గాంధీ, ఎన్టీఆర్ చిత్రపటాలకు కూడా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన ప్రకాశం పంతులు నిస్వార్థ జీవితం భావి తరాలకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుస్మితా రెడ్డి, కోవూరు ఎంపిడిఒ శ్రీహరి, తహసీల్దారు నిత్యానంద బాబా, ఎంపిపి తుమ్మల పార్వతి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, ఎంపిటిసి నాగరాజు, టిడిపి మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ జిల్లాకు రూ.80 కోట్ల నిధులు మంజూరు:కలెక్టర్ సృజన

## ◆గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

మైలవరం (చైతన్యరథం): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) కింద ఎన్టీఆర్ జిల్లాకు రూ.80 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ సృజన వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపు గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ జి.సృజన, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... గత ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామసభలను నిర్వహించిందన్నారు. కానీ మహాకూటమి ప్రభుత్వం ప్రజలను భాగస్వాములుగా చేసుకుంటూ గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. జూపూడి గ్రామ సమగ్రాభివృద్ధికి దాదాపు రూ2.5 కోట్లకు పైగా నిధులు అవసరం అన్నారు. ఈ ఏడాది తొలివిడతగా రూ.55 లక్షలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితో సిమెంట్ రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మిగతా నిధులు రాబోయే కాలంలో విడుదల చేస్తామన్నారు. మరిన్ని నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేటాయిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## ◆బెస్తవారిపేట గ్రామ సభలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ సభలలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గంలోని బెస్తవారిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్తుముల మాట్లాడుతూ... ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే ప్రతీ కార్యక్రమాన్ని అమలు చేస్తూ వస్తుందని గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గానికి రూ.15 కోట్లు మంజూరు చేయుటం జరిగిందన్నారు. గ్రామాలను అన్నీ రంగాలలో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకున్నారని తెలిపారు. బేస్తవారిపేట పంచాయతీలోని ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యేకి తెలియచేయగా వాటిని వెంటనే పరిష్కారం చేయాలని, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట పంచాయతీ గ్రామ సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ, మండల అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి

ఏలూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రత్యేక గ్రామసభలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమంలో నివేదిక రూపొందించడం జరుగుందని గన్ని వీరాంజనేయులు స్పష్టం చేశారు.





ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి సమస్యల వినతిపత్రాలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



రాప్తాడు నియోజకవర్గం నుంచి మన టీడీపీ యాప్‌లో కంటెంట్‌ను షేర్ చేయడంలో ఉత్తమ స్థానంలో నిలిచిన నాయకులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నుంచి పంపిన ప్రశంసా పత్రాలను అందజేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో టంగుటూరి ప్రకాశం చిత్రపటానికి నమస్కరిస్తున్న మద్దిపాటి వెంకటరాజు



పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మ

# గ్రామాల అభివృద్ధితో రాష్ట్రం, దేశం బాగుంటుంది

- ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు
- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామసభలు

అమలాపురం (చైతన్యరథం): గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే రాష్ట్రం, దేశం బాగుంటుందని నియోజకవర్గ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు వ్యాఖ్యానించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా అత్యధిక మందికి పనికల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆనందరావు ఆధ్వర్యంలో ఏ.వేమవరప్పాడు, నల్లిమిల్లి గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఆయన వాటిని వీలైనంత త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అయితా బత్తుల ఆనందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కడ శవముంటే అక్కడ జగన్ రెడ్డి

- శవాల దగ్గర కూడా చిరునవ్వులు చిందిస్తూ చేతులు ఊపుతున్నాడు
- శవాల దగ్గర సీఎం అని నినాదాలు చేస్తున్న భజన బ్యాచ్
- చిత్తూరు జిల్లా టీడీపీ నాయకుల ధ్వజం

చిత్తూరు, చైతన్యరథం: ఎక్కడ శవం ఉంటే అక్కడ జగన్మోహన్ రెడ్డి వచ్చి వాలిపోయి, చిరునవ్వులు చిందిస్తూ శవ రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. శుక్రవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, శవాలపైన చిల్లర ఏరుకునే వారికన్నా జగన్ దారుణంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి శవానికి తానే బ్రాండ్ అంబాసిడర్ అనే విధంగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. అచ్యుతాపురంలో 17 మంది దాకా ప్రాణాలు కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉంటే అక్కడకు వెళ్లి బాధితులకు అండగా ఉండడానికి కృషి చేయకుండా తలలు నిమరటం, చిరునవ్వులు చిందించడం, ఫోటోలకు ఫోజు ఇవ్వటం లాంటి శవ రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. చనిపోయిన ఉద్యోగి ప్రతి



కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు నష్టపరిహారం, గాయపడిన వారికి 50 లక్షలు, 25 లక్షలు ప్రకటిస్తే... జగన్మోహన్ రెడ్డి ఫోటోలు కోసం ఫోజులిస్తూ శవ రాజకీయాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలు జగన్ ను ఛీదరించుకొని చిత్తుచిత్తుగా ఓడించినప్పటికీ కూడా వైసీపీ భజన బ్యాచ్ శవాల దగ్గర కూడా జై జగన్! అనే నినాదాలు చేయటం, సీఎం! సీఎం! అని నినాదాలు ఇప్పించుకోవటం జగన్మోహన్ రెడ్డి మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. విలేకర్ల సమావేశంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, తవణంపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, నియోజకవర్గం రైతు తెలుగు రైతు కార్యదర్శి బాబు నాయుడు పాల్గొన్నారు .

# టీడీపీ పాలనలో స్థానిక సంస్థలు బలోపేతం

- ఏటికొప్పాక గ్రామసభలో టీడీపీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు

యలమంచిలి (చైతన్యరథం): టీడీపీ హయాంలో స్థానిక సంస్థలు బలంగా పనిచేశాయని, ఐదేళ్ల జగన్ పాలనలో స్థానిక సంస్థలు ఎందుకూ పనికిరాకుండా పోయాయని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో సర్పంచ్ భజంత్రీల లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ప్రగడ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ హయాంలో పంచాయతీ నిధులు దారి మళ్ళించి దోచుకున్నారని, గ్రామ పంచాయతీల్లో నిధులు లేక అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని పంచాయతీలను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామ సభలలో ప్రజల నుండి వినుతల సేకరించి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రగడ నాగేశ్వరరావు వెల్లడించారు.



రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురైయ్యాయని ఫలితం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. గత ప్రభుత్వంలో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పీడీవో అప్పలనాయుడు, జే ఈ సోమశేఖర్, వెటర్నరీ డాక్టర్ దేవరాజు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సహకరించండి

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపు

కిర్లంపూడి (చైతన్యరథం): కిర్లంపూడి మండలం సోమవరం, కృష్ణవరం గ్రామాలలో మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామ అవసరాలను గుర్తించి ఒక రిపోర్ట్ తయారు చేసి ప్రభుత్వానికి పంపించినట్టయితే ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల్లో ఈ పనులన్నీ కూడా పూర్తి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, మొక్కలు, రైతుల వ్యవసాయ ఆధారిత పంటలకు, పొలాలకు వెళ్లే రహదారులు, ఇలా అనేక రకాల పనులకు అదేవిధంగా ప్రజలకు జీవనోపాధి కల్పించే పనులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట



రవి, తోట గాంధీ, చదరం చంటి బాబు, జంపన సీతారామచంద్ర వర్మ బో దిరెడ్ల సుబ్బారావు, సూతి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, మంచి కంటి శ్రీను, పాలం శెట్టి మురళీకృష్ణ, కుంచె తాతాజీ , పాలం శెట్టి రవి,సర్పంచులు జ్యోతుల సీతారామలక్ష్మి, గోకరపుడి అనంతలక్ష్మి, ఎంపీటీసీ మమత, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే గ్రామసభలు:వరపుల సత్యప్రభ

ప్రత్తిపాడు (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు శుక్రవారం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వ్యాఖ్యానించారు. ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామసభలో పాల్గొన్న ఆమె పలు అంశాలపై చర్చించి సమస్యల పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ సభ పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన బాధ్యులు వరుపుల తమ్మయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చూసి ఓర్వలేక అసత్య ప్రచారం

◆సాక్షి తప్పుడు రాతలపై మండిపడ్డ మడకశిర టీడీపీ నాయకులు



మడకశిర (చైతన్యరథం): గత ఐదు సంవత్సరాలలో మాజీ ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామి చేసిన అవినీతిని ఎందుకు సాక్షి పత్రికలో రాయలేదంటూ సాక్షి దినపత్రికపై స్థానిక టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. మడకశిర పట్టణం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండున్నర నెలవుతున్న సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్.ఎస్ రాజు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక సాక్షి దినపత్రికలో అసత్య ప్రచారాలు చేస్తూ, అసత్యపు వార్తలు ప్రచురిస్తూ ఎమ్మెల్యే ఎమ్.ఎస్ రాజుపై విషం కక్కుతున్న సాక్షి దినపత్రిక తన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. జర్నలిజం కున్న విలువలను కాపాడుకోవాలని టీడీపీ నేతలు సూచించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతి చిట్ట దండిగా ఉందని, దానిపై సాక్షి పత్రికలో ఎందుకు కథనాలు రాయడం లేదని వారు ప్రశ్నించారు. వైసీపీ ఎమ్మెల్యేలు చేపట్టిన అవినీతిపై పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని దమ్ముంటే వాటిని సాక్షి పత్రికలో ప్రచురించగలరా? అని నిలదీశారు. మరోసారి తప్పుడు రాతలు రాస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, కౌన్సిలర్ రాజా, జనసేన శివాజీ, డాక్టర్ కృష్ణమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, రవి, పుల్లయ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలందించిన వారియర్స్‌కు ప్రశంసా పత్రాలు

విజయవాడ (చైతన్యరథం): మన టీడీపీ యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ సమచారాన్ని ప్రజలకు విస్తృత స్థాయిలో చేరవేసి మొదటి స్థానంలో నిలిచిన సెంట్రల్ నియోజకవర్గ వారియర్స్ గరిమెళ్ళ చిన్న, బుగత రవితేజ, పలగాని రాజశేఖర్, ఆరాధ్యుల మురళీలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతకం చేసిన ప్రశంసా పత్రాలను శుక్రవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా సముచిత స్థానం ఉంటుందన్నారు.

# చిరస్మరణీయుడు టంగుటూరి

❑మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): స్వాతంత్ర్య పోరాట యోధుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు నివాళులర్పించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంధ్రుల పాత్ర ఎంతో ఉందని.. అందులో ఆంధ్రకేసరి ముందు వరుసలో ఉంటారన్నారు. ఆంధ్ర ప్రజల అసమాన త్యాగనిరతికి టంగుటూరి మారుపేరుగా నిలిచారని.. బ్రిటీష్ సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా పోరాటం చేసి వారి తుపాకీకి గుండె చూపిన ధీశాలి అని కీర్తించారు. మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయిన తరువాత తొలి ముఖ్యమంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేమన్నారు. ప్రకాశం పంతులు న్యాయవాది వృత్తిని విడిచి.. తన అర్జనను దేశం కోసం, పేదల కోసం వెచ్చించడం గొప్ప విషయమన్నారు. ఆ మహనీయుని త్యాగాలను, ధైర్య సాహసాలను, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత రాణించాలని ఆకాంక్షించారు.



# ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి

ఒంగోలు (చైతన్యరథం): ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా ఒంగోలులోని ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీబాలవీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియ, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఏఎస్పీ నాగేశ్వర్ రావు, నగర మేయర్ గంగాధ సుజాత, బీజేపీ జిల్లా సభ్యులు యోగయ్య యాదవ్, పలువురు జిల్లా అధికారులు పాల్గొని నివాళులర్పించారు. ప్రకాశం పంతులు సేవలను వారు కొనియాడారు.

# సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం పురోగతి

❑జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి

❑ఐదేళ్లలో జగన్ పని తీరుపై టీడీపీ నేత మాదిగాని గురునాథం ప్రశ్నాస్త్రాలు



విజయవాడ చైతన్యరథం: అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలుగుదేశం రాష్ట్ర నాయకుడు మాదిగాని గురునాథం తెలిపారు. గత ఐదేళ్లలో వై.ఎస్. జగన్ సర్కార్ అభివృద్ధి ఎందుకు చేయలేకపోయిందో సమాధానం చెప్పాలన్నారు. గత ప్రభుత్వం కక్ష సాధింపులతో ముందుకు వెళ్తే... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిపథంలో ముందుకు వెళుతోందన్నారు.

గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం మాదిగాని గురునాథం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగాని గురునాథం మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఎంపిగా కేశినేని శివనాథ్ ప్రమాణాస్వీకారం చేసిన నాటి నుంచి అమరావతి రాజధాని అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. వారి కృషి వల్లే 186 కిలోమీటర్ల విజయవాడ ఇన్నర్ రింగ్ రోడ్డు డి.పి.ఆర్ సిద్ధమైందన్నారు. ఇక నగరంలో కాలుష్య నియంత్రణకు, ట్రాఫిక్ మళ్లింపునకు ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం సిగ్నల్ నుంచి నిడమానూరు వరకు సంబంధించిన ఫ్లైఓవర్ డిపిఆర్ కూడా మంజూరు చేయటం జరిగిందన్నారు. అదే విధంగా హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు జాతీయ రహదారిని ఆరు లైన్లు చేసేందుకు డిపిఆర్ సిద్ధమైందన్నారు.

రాజధాని అమరావతి ప్రాంతంలో మెట్రోను పరుగులు పెట్టించేందుకు డిపిఆర్ సిద్ధం అవుతున్నట్లు చెప్పారు. ఇన్ని అభివృద్ధి పనులు వచ్చిన మూడు నెలలోపే సీఎం చంద్రబాబు చేస్తుంటే జగన్ ఐదేళ్లలో ఎందుకు చేయలేకపోయాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అమరావతి రాజధాని ప్రాంతంలో విజయవాడ విమానాశ్రయాన్ని జగన్ ఐదేళ్లలో అభివృద్ధి గురించి ఒక్కరోజు కూడా ఆలోచించలేదు సరికదా.. కొత్త టెర్మినల్ నిర్మాణాన్ని తీవ్ర జాప్యం చేయించాడన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ కృషితో ఈ మూడు నెలల్లోనే ముంబైకి రెండు కొత్త విమాన సర్వీసులు వచ్చాయన్నారు. ఢిల్లీకి మరో విమాన సర్వీసు సెప్టెంబర్‌లో ప్రారంభం కాబోతుందన్నారు. కొత్త టెర్మినల్ భవనాన్ని కూడా వచ్చే వేసవికి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఎంపి కేశినేని శివనాథ్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎమ్మెల్యేలు, ఎంపిలందరూ మూడు నెల్లలోనే రాష్ట్రంలో ఇంత అభివృద్ధి చేసి చూపిస్తే గత వైసీపీ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఎందుకు అభివృద్ధి చేసి చూపించలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం వుందన్నారు.

గత ఐదేళ్లుగా జగన్ పేదల కడుపు మాడిస్తే, సీఎం చంద్రబాబు చెప్పిన గడువు కంటే ముందే రాష్ట్రంలో వంద అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీర్చాడన్నారు. ఇందుకు అయ్యే ఖర్చు 425 కోట్ల రూపాయలు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఏడు కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లించాల్సి వుంటుందన్నారు. రోజువారీ కూలీపనులు చేసుకునే ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఉపయోగంగా వుంటుందన్నారు.

రాష్ట్రంలోని 13,326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి పంచాయతీలను బలోపేతం చేసేందుకు, స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర నాయకులు డాక్టర్ సంకె విశ్వనాథం, టీడీపీ ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబీద్ హుస్సేన్ పాల్గొన్నారు.



కోరుకొండ మండలం బూరుగుపూడిలో నిర్వహించిన గ్రామసభలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి



నల్లచెరువు మండలం పంతలచెరువులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మండల నాయకులు కార్యకర్తలు

# కూటమి పాలనలో పంచాయతీలకు జీవం

- ◆కళకళలాడుతున్న గ్రామాలు
- ◆పరుగులు పెడుతున్న అభివృద్ధి
- ◆టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

ఒంగోలు, చైతన్యరథం: గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ గ్రామాలు కళకళలాడుతున్నాయని జిల్లా టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. ఒంగోలు మండలం యర్రజర్ల గ్రామంలో ఉపాధిహామీ పనుల ఆమోదం కోసం శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో జీవం కోల్పోయిన పంచాయతీలకు ఊపిరి పోస్తున్నారని తెలిపారు. జగన్ పాలనలో చీకట్లో మగ్గిన గ్రామాలు నేడు వెలుగులతో నిండబోతున్నాయన్నారు. పంచాయతీల్లో బ్లీచింగ్ చల్లే పరిస్థితులు లేని దశ నుంచి నూతన హంగులు సంతరించుకునే స్థాయికి వస్తున్నాయన్నారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి పంచాయతీలకు చెందాల్సిన రూ.13వేల కోట్లు తన సొంత ఖాతాకు మళ్లించుకుని గ్రామాలకు ద్రోహం చేశాడని



దుయ్యబట్టారు. 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లను నిర్మించారని గుర్తుచేశారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు నరకం ఎలా ఉంటుందో చూపించారని, రోడ్లను గుంతలమయం చేశాడని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ.990 కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా రూ.500 కోట్లు కలిపి మొత్తం రూ.1,490 కోట్లను గ్రామ పంచాయతీల ఖాతాలకు జమ చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో 17,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మురుగునీటి సమస్య పరిష్కారం కోసం ఏకంగా 10వేల కిలోమీటర్ల డ్రైనేజీల నిర్మాణానికి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు మార్గం సుగమం చేశారని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో 25 లక్షల వీధి దీపాలను ఏర్పాటుచేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, వంట గ్యాస్, విద్యుత్ వంటి సౌకర్యాల కల్పనకు అధికారులు తగిన ప్రణాళికలు తయారుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల మధ్య నుంచి ప్రధాన రహదారులకు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్లు కూడా నిర్మిస్తారని పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యం తెచ్చానని బీరాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి గ్రామ పంచాయతీల ఖాతాల నుంచి దోచుకున్న నిధులపై లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు.

జగన్మోహన్‌రెడ్డి గ్రామ పంచాయతీలపై చూపిన వివక్షను తట్టుకోలేక వైసీపీ నుంచి గెలిచిన సర్పంచులే ఆ పదవులకు దూరంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో రోడ్లు ఊడ్చేందుకు చీపుళ్లు కూడా లేక సర్పంచ్‌లే అప్పులు చేసి పంచాయతీలను నిర్వహించే స్థితికి తెచ్చారని, అనేక మంది సర్పంచ్‌లు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నదని బాలాజీ, జనార్ధన్ తెలిపారు. ప్రజలు తమ గ్రామానికి ఏమి కావాలో చర్చించుకుని, ఆ పనులు చేసుకునేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తున్నదని, ప్రతి పౌరుడు గ్రామీణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల బలోపేతానికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి



ముమ్మిడివరం (చైతన్యరథం): ఐపోలవరం మండలం మురమళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, అమలాపురం పార్లమెంటు సభ్యులు హరీష్ బాలయోగి, మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. మన ప్రభుత్వ హయాంలో మురమళ్ళ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సౌకర్యం, పాఠశాల అభివృద్ధి తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మ్యాచింగ్ గ్రాంట్ జత చేసి నియోజకవర్గంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని పూర్తిగా వదిలేసి పంచాయతీరాజ్ వ్యవస్థని నాశనం చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు.

## పంచాయతీ వ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వ చర్యలు

❑గ్రామ సభలో వెల్లడించిన ఎం.ఎం కొండయ్య

చీరాల (చైతన్యరథం): పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వ్యాఖ్యానించారు. శుక్రవారం దేశాయిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ... వైసీపీ పాలనలో జీవం కోల్పోయిన పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 17,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించేందుకు చంద్రబాబు నేతృత్వంలో ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయని, గ్రామాల్లో మూరుగు నీటి సమస్య పరిష్కారం కోసం ఏకంగా పదివేల కిలోమీటర్లు డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామంలోని త్రాగు నీరు, సాగు నీరు,



పాఠశాలలో అభివృద్ధి పనులు, ఎన్ఆర్ జీఎస్, కాలువలు, రోడ్లు, రైతులు సమస్యలు పలు అభివృద్ధి కార్యక్రమాల ఈ సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీవో, మరియు అధికారులు, గ్రామ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అవినీతిపై విచారణ చేపడతాం



❑వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

వేమూరు, చైతన్యరథం: వేమూరు మండలం వేమూరు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభలో మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైసీపీ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు చేపడతామని ఆనందబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీలకు మహర్దశ

◆కాటకోటేశ్వరం గ్రామసభలో అభివృద్ధి పనులపై చర్చ

నిడదవోలు (చైతన్యరథం): కూటమి పాలనలో గ్రామ పంచాయతీలకు మహర్దశ పట్టిందని పర్యాటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మండలం కాటకోటేశ్వరం గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మన పంచాయతీ - మన సాధికారత గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, నిడదవోలు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



**పెడన నియోజకవర్గం బంటుమిల్లిలో ..**

పెడన, చైతన్యరథం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ సభలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, అధికారులు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం, బుక్కపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి